అయ్యప్ప మహా పడిపూజ



అయ్యప్ప మహా పడిపూజలో ప్రదీప్ స్వామి, నందూస్వామితో సత్యం శ్రీరంగం

బాలానగర్, డిసెంబర్ 9(ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ బాయ్స్ టీం ప్రదీప్ స్వామి, నందూ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో అయ్యప్పల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పాల్గొని అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు సత్యంను శాలువా, పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వివేకానందనగర్‌లో..



మహాపడిపూజలో పాల్గొన్న యోగిశర్మ, గురుస్వామి రాజేశ్వరరావు

హైదర్‌నగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో యోగిశర్మ ఆధ్వర్యంలో చంటిస్వామి అయ్యప్పస్వామి మహా పడిపూజ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని అయ్యప్పస్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ్యప్ప మాలధారణ భక్తులు, భజన మండలి ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

అవినీతి వ్యతిరేక దినోత్సవంపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం అవినీతి వ్యతిరేక దినోత్సవంపై ప్రిన్సిపాల్ వెంకటయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాగా చదువుకొని అవినీతి నిర్మూలనకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో లంచం అనే పదం వినపడకుండా చేయాలంటే బాధ్యత, నిజాయితీగా అధికారులు, పౌరులు సంయుక్తంగా పనిచేస్తేనే సాధ్యమవుతుందన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

అల్లాపూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్‌లోని మోతీనగర్ శంకర మఠంలో సోమవారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సాధూరామ్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష, చికిత్స శిబిరం నిర్వహించగా, దాదాపు 300 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా కాటరాక్ట్ (కంటి శుక్లం) శస్త్ర చికిత్స చేశారు. మందులు, కళ్లజోళ్లు అందజేశారు, సాధూరామ్ ఐ హాస్పిటల్ వారికి, చికిత్స చేయించుకున్న వారికి మఠం ప్రతినిధి సీఎస్ఆర్ మూర్తి అభినందనలు తెలిపారు.

కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలి



డీసీకి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు, తదితరులు

హైదర్‌నగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మూసాపేట్ జోనల్ పరిధిలోని కూకట్‌పల్లి, వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్ల సమస్య పరిష్కరించాలని బీజేపీ కార్యవర్గ సభ్యులు రవీందర్‌రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం వారు డిప్యూటీ కమిషనర్ గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని డీసీని కోరారు. కార్యక్రమంలో మణి భూషణ్, రామరాజు, నరేందర్‌రెడ్డి, కేశవ్, నర్సింగ్‌రావు, భూపాల్‌రెడ్డి, కుమార్‌యాదవ్, వెంకటస్వామిరెడ్డి, అరుణ్‌కుమార్, గోపాల్‌రావు, బాలుయాదవ్, రాజిరెడ్డి, కృష్ణంరాజు, రమేశ్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధన కోసం రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్ష చేపట్టిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

బాలానగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు వంటి ఐదు డిమాండ్ల సాధన కోసం ధర్మసమాజ్ పార్టీ నాయకులు బాలానగర్ మండల కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ధర్మసమాజ్ పార్టీ బాలానగర్ మండల కన్వీనర్ శ్రీనివాస్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ దీక్షలు చేపట్టారు. మేడ్చల్ జిల్లా కన్వీనర్ సురేశ్ మహారాజ్, జిల్లా కమిటీ సభ్యుడు గుండేటి నర్సింగ్‌రావు దీక్షలకు కూర్చున్న వారికి పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు దీక్షలు కొనసాగుతాయని అన్నారు. అనంతరం బాలనగర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ దీక్షల్లో బాలానగర్ మండల సభ్యుడు విజయ్‌బాబు, సూరారం దళిత ఐక్య కార్యచరణ చైర్మన్ అశోక్, రాములు, ప్రభుదాస్ నాయకులు నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు మోహన్‌బాబు, సినిమా ఆర్టిస్టుల సంఘం నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.

రమేష్‌కు కామధేను అవార్డు



జస్టిస్ సూరేపల్లి నందా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఇగ్నైట్ విద్యా సంస్థల చైర్మన్ కొర్లకుంట రమేష్‌కు జాతీయస్థాయి కామధేను అవార్డు లభించింది. ఈ మేరకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బేగంపేట టూరిజం ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా చేతుల మీదుగా రమేష్ అవార్డు అందుకున్నారు. దశాబ్దకాలంగా కేపీహెచ్‌బీ పరిధిలో ఇగ్నైట్ విద్యా సంస్థలను నెలకొల్పి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు ఆయన్ను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

- తెలంగాణ చరిత్రలో సోనియాగాంధీకి ఓ ప్రత్యేక పేజీ ఉంది: కాంగ్రెస్ నేతలు



ఓల్డుబోయినపల్లిలో కేక్ కట్ చేస్తున్న కో ఆర్డినేటర్ కల్వ సుజాత, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ నేతలు

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవాలు, సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఒకే వేదికపై ఘనంగా నిర్వహించారు. డివిజన్ సీనియర్ నాయకుడు దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో హస్మత్‌పేట అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ కో ఆర్డినేటర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండిరమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పాల్గొని కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చిన్నారులకు పెన్నులు నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో సోనియాగాంధీకు ఓ ప్రత్యేక పేజీ ఉందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన సోనియాగాంధీ ప్రజల నీరాజనాలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో షామెన్నా, ఆనంద్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు అరుణ్ రెడ్డి, అశోక్, సందీప్, అంజీ, అరవింద్‌నాయుడు, కనక రాజు, అక్తర్ అహ్మద్, ముస్తఫా, సయ్యద్ జహంగీర్, అస్లాం, రమాదేవి, విజయలక్ష్మి, శ్రావణి డివిజన్ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో నిజమైన సంబరాలు ఇవీ!

బాలానగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజమైన తెలంగాణ సంబరాలు ఇప్పుడు జరుగుతున్నాయని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బాలానగర్ రాజూ కాలనీలో సోమవారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొని గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా రాజూ కాలనీ రోడ్డు పక్కన ఉన్న పీజేఆర్ విగ్రహం వద్ద కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొండకింది పుష్పారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధూగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న, ఆకుల నరేందర్ ముదిరాజ్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు మధుమోహన్, సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి, హేమంత్, శివ, శేఖర్, రామ్మోహన్ పాల్గొన్నారు.



రాజూ కాలనీలో గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంచుతున్న యుగంధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



● డా.బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షులు గంధం రాజు తదితరులు
- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి)

జనతానగర్‌లో..

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ జనతానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని చిన్నారులకు నోట్ పుస్తకాలు అందజేశారు. రాష్ట్ర జవహర్ బాల్మంచ్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, పీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై విద్యార్థులు బాగాచదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ. 23, వంకాయ రూ.23, బెండకాయ రూ.28, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.33, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.18, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.55, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.47, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.35, కీర రూ.24, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.55, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.49, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడి కాయ రూ.40, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.65, లోబా రూ.25, ఆకాకరకాయ రూ.95. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

గంగాధర్‌కు శుభాకాంక్షలు



కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ సర్కిల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బి.గంగాధర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కూకట్‌పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ, డి.రాజుగౌడ్
- హైదర్‌నగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి)

బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలిన నేతలు

కూకట్‌పల్లి జోన్ బృందం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ర్యాలీగా వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. కేసీఆర్ ప్రాణాలకు తెగించి చేసిన పోరాటం ఫలితమే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని ఆమె పేర్కొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి రంగారావ, బీఆర్ఎస్ నేతలు



మూసాపేట్ మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో తరలివెళ్తున్న కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీషబాబురావు, నాయకులు



ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



బాలానగర్ శోభనా బస్టాపు వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి మేడ్చల్ బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలి వెళ్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు



కూకట్‌పల్లి కార్పొరేట్ జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



కూకట్‌పల్లి బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ నుంచి తరలి వెళ్లిన బీఆర్ఎస్ కార్యకర్తలు



ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి, కదిరివన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాలకు చెందిన 490 మంది సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీవెన్స్‌సెల్‌కు వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి వాటిని సిబ్బంది ఆన్‌లైన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా అధికారులు ఆశన్న, కోటాజీ, ఇలియాజ్ అహ్మద్, శ్రీరాం, ఆర్.రోహిణి, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

9 కేసుల్లో మోస్ట్ వాంటెడ్

- మూడేళ్లుగా పరారీలో ఉన్న ప్రదీప్
- రాజస్థాన్‌లో పట్టుకున్న సైబరాబాద్ సీసీఎస్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అతనో ఘరానా నేరస్థుడు.. 9 కేసుల్లో మోస్ట్ వాంటెడ్.. నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి.. మూడేళ్లుగా ఆచూకీ తెలియకుండా పరారీలో ఉన్నాడు.. పెండింగ్ కేసులపై దృష్టి పెట్టిన సైబరాబాద్ సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగి ఘరానా మోసగాడి ఆటకట్టించారు. రాజస్థాన్‌లో అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. సీసీఎస్ డీసీపీ నరసింహ తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం దౌల్‌పూర్ జిల్లా బచౌలా గ్రామానికి చెందిన ప్రదీప్.. 2020 నుంచి 2022 వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలు దొంగతనాలు, దోపిడీలకు పాల్పడ్డాడు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నాడు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 9 కేసుల్లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా ఉన్నాడు. నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉండడంతో డీసీపీ నరసింహ ఆధ్వర్యంలో సీసీఎస్ ప్రత్యేక టీమ్ రంగంలోకి దిగింది. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా నిందితుడు రాజస్థాన్‌లో ఉన్నట్టు గుర్తించిన పోలీసులు నేరస్థుడి ఆటకట్టించి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఘరానా నేరస్థుడిని పట్టుకోవడానికి కృషిచేసిన ఏసీపీ శశాంక్‌రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, కొల్లూరు ఎస్‌హెచ్‌ఓ రవీందర్, హెడ్ కానిస్టేబుల్ వీరాస్వామి, రవీందర్‌రెడ్డి, కుమార్‌ను సీపీ అభినందించారు.

విద్యార్థినులపై కుక్కల దాడి

- ఇద్దరికి గాయాలు • కోఠి మహిళా యూనివర్సిటీలో ఘటన



కుక్కకాటుకు గాయపడిన విద్యార్థినులు

మంగళ్‌హాట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో కుక్కలు స్వైరవిహారం చేశాయి. ఇద్దరు విద్యార్థినులను కరిచాయి. తీవ్ర గాయాలతో ఆస్పత్రులపాలయ్యారు. వేల మంది విద్యార్థులు చదివే విశ్వవిద్యాలయం, అందులోనూ మహిళా హాస్టళ్లు ఉన్న ప్రాంతంలో కుక్కలు విద్యార్థులను కరవడంతో మిగిలిన వారు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లాకు చెందిన అంకిత(19) కోఠి మహిళా విశ్వవిద్యాలయంలోని హోంసైన్స్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో హాస్టల్ నుంచి తరగతి గదికి వెళ్తుండగా కుక్కలు వెంటపడడంతో ఆందోళనకు గురై కిందపడిపోయింది. కంటి వద్ద తీవ్ర గాయం కావడంతో పాటు కుక్కకాటు కారణంగా చెవికి తీవ్ర గాయమైనట్లు తెలిసింది. వెంటనే స్పందించిన సిబ్బంది ఆమెను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఇదిలా ఉండగా, డిగ్రీ చదువుతున్న మరో విద్యార్థినిని సైతం కుక్కలు కరవడంతో గాయాలైనట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఆమె వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు. వారంలో నాలుగుసార్లు కుక్కలను తరలించాలని ఫిర్యాదు చేస్తున్నామని, అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలియడం లేదని వారు పేర్కొన్నారు.

షాప్‌కు వెళ్లొచ్చేసరికి వాహనం చోరీ

బంజారాహిల్స్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): షాప్‌కు వెళ్లొచ్చేసరికి వాహనం చోరీకి గురైంది. ఇందిరానగర్‌కు చెందిన వై. ధర్మారావు ఈ నెల 7న తన ద్విచక్ర వాహనంపై స్థానిక మెడికల్స్‌కు వెళ్లాడు. షాపుకు వెళ్లి కొనుగోలు చేసి బయటకొచ్చే సరికి వాహనం కనిపించలేదు. అన్ని చోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళను మోసం చేసిన సినీ కో డైరెక్టర్

బంజారాహిల్స్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): వివాహిత మహిళను విడాకులు ఇచ్చేలా ప్రోత్సహించి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడంతో పాటు ఆమె డబ్బుతో మరొకరిని వివాహం చేసుకున్న సినీ కో డైరెక్టర్‌పై కేసు నమోదయింది. నగరానికి చెందిన ఓ మహిళకు 2016లో వివాహం అయింది. ఓ కుమారుడు జన్మించాక భర్తతో గొడవపడి 2021 నుంచి అతనికి దూరంగా ఉంటోంది. ఇదిలా ఉండగా సినీ పరిశ్రమలో కో డైరెక్టర్‌గా పనిచేసే షేక్ గౌస్ మొయినుద్దీన్ అలియాస్ చిన్నాతో పరిచయం ఏర్పడింది. అతడు ప్రేమిస్తున్నానని యూసుఫ్‌గూడలో ఓ గదిలో ఆమెకు తాళికట్టి కాపురం మొదలు పెట్టాడు. తన తల్లి వస్తుందని మహిళను లేడీస్ హాస్టల్.. అటు నుంచి వేరుగా ఓ గది తీసుకొని ఉంచాడు. కాగా మొయినుద్దీన్‌కు మరో యువతితో వివాహం అయినట్టు ఆమెకు తెలిసింది. మోసపోయినట్టు గ్రహించిన బాధితురాలి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రీన్ ఎలక్ట్రిసిటీ వినియోగంలో ఈసీఐఎల్ మరో అడుగు



పీవీ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో సంస్థ చైర్మన్ అండ్ ఎండీ అనురాగ్‌కుమార్ తదితరులు

కుషాయిగూడ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్స్ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిన ఈసీఐఎల్ సంస్థ గ్రీన్ ఎలక్ట్రిసిటీ వినియోగంలో మరో అడుగు వేసింది. ప్రస్తుతం ఉన్న 500 కిలో వోల్ట్స్ సామర్థ్యంతో కూడిన సోలార్ పీవీ పవర్ ప్లాంట్‌కుతోడు అడ్మిన్ బిల్డింగ్ సమీపంలో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈసీఐఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్‌కుమార్ ప్లాంట్‌ను సోమవారం ప్రారంభించారు. మొత్తం 912 ప్యానెల్స్‌తో ఏర్పాటు చేసిన ఈ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా ఈసీఐఎల్ సంస్థకు అవసరమయ్యే వెయ్యి కిలో వోల్ట్స్ సోలార్ విద్యుత్‌ను సమకూర్చుకున్నట్లయింది. రాబోయే 25 ఏళ్లపాటు రోజూ 2000 కిలో వాట్స్ విద్యుత్‌ను వినియోగించుకునే అవకాశం కలిగిందని అనురాగ్ కుమార్ వెల్లడించారు. సోలార్ విద్యుత్ వాడకం ద్వారా సంవత్సరానికి 360 టన్నుల మేరకు కార్బన్ ఫూట్ ప్రింట్‌ను తగ్గించగలుగుతామని వివరించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు అనేష్ కుమార్ శర్మ(టెక్నికల్), రాజేంద్ర కుమార్ ప్రకాష్(ఫైనాన్స్), ఇతర అధికార సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీల్లో ట్రా'ఫికర్'

● ఇరుకు రోడ్లతో ప్రయాణ అవస్థలు

ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్య ఏర్పడడం సర్వసాధారణం. అయితే కాలనీలు, బస్తీల రోడ్లలో కూడా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. మియాపూర్ ముంబాయ్ జాతీయ రహదారికి ఇరుపులా ఉన్న కాలనీలు, బస్తీల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా వాహనాల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. అందుకు అనుగుణంగా ప్రధాన, అంతర్గత రహదారులు ఇరుకుగా మారడం, పలుచోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగడం, తవ్విన రోడ్లు తవ్వడం, గుంతల రోడ్లకు మరమ్మతులు చేయకపోవడంతో ట్రాఫిక్ సమస్య జటిలమవుతోంది.

● రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల సంఖ్య
● పెరుగుతున్న వ్యాపార సముదాయాలు
● 10 నిమిషాల ప్రయాణానికి అరగంట..
● ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలంటున్న స్థానికులు


మియాపూర్ ప్రశాంత్‌నగర్, జేపీఎన్‌నగర్, విశ్వనాథగార్డెన్ కూడలిలో నిలిచిన ట్రాఫిక్

మియాపూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మియాపూర్ ఆర్బీసీ కాలనీ నుంచి మక్తామీదుగా ప్రశాంత్‌నగర్, జేపీఎన్‌నగర్, కృషినగర్ ప్రాంతాల్లో రహదారులకు ఇరువైపులా వ్యాపార సముదాయాలు వెలువడడంతో పాటు ఫుట్‌పాత్ వ్యాపారాలు కూడా పెరిగాయి. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుంతోంది. ప్రధానంగా ప్రశాంత్‌నగర్ నుంచి మక్తాకు వచ్చే జేపీఎన్‌నగర్ విశ్వనాథగార్డెన్ మూలమలుపు వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటోంది. ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు. కేవలం 10 నిమిషాల ప్రయాణానికి 30 నిమిషాలు పండుతోంది. జేపీఎన్‌నగర్ నుంచి గుర్నాథం చెరువుకట్టమీదుగా మియాపూర్‌కు వెళ్లే రహదారి, ఆర్బీసీ కాలనీ నుంచి పీజేఆర్ఎన్‌క్లేవ్‌కు వెళ్లే రహదారి, దీప్తిశ్రీనగర్ నుంచి పీజేఆర్‌కు వెళ్లే రహదారి, మియాపూర్ ఈ సేవా నుంచి జేపీఎన్‌నగర్‌కు వచ్చే రహదారి, బొల్లారం రోడ్డు నుంచి జేపీఎన్‌నగర్‌కు వచ్చే రహదారి, దీప్తిశ్రీనగర్ నుంచి జాతీయ రహదారిక వెళ్లే అంతర్గత రోడ్ల విస్తర్ణ జరగలేదు. రోడ్ల విస్తరణకు స్థలం లేకపోవడం, ఉన్న రోడ్లపై ఫుట్‌పాత్‌లు నిర్మించడం, ఈ ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురికావడంతో ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణమవుతోంది. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


జేపీఎన్‌నగర్ గుర్నాథం చెరువు గట్టు రహదారిపై వాహనాల రద్దీ

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్లు విస్తరించాలి. వాహనాల రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలి. వాహనదారులు అడ్డదిడ్డంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి.

-మాధవరం హర్ష, హెచ్‌ఎంటీ స్వర్ణపురి

చర్యలు తీసుకుంటాం



ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు, వాహనాలు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న కూడళ్ల వద్ద సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు విన్నవించాం.

-ప్రశాంత్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, మియాపూర్

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలిన పార్టీ శ్రేణులు


తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

హైదర్‌నగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తరలివెళ్లారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం ర్యాలీగా వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చరిత్ర గతిని మార్చింది మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఆయన ప్రాణాలకు తెగించి చేసిన పోరాటం ఫలితమే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు బస్సుల్లో తరలిన మహిళలు


తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మహిళలతో కలిసి తరలివెళ్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తైన సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు తరలివెళ్లారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 800 మంది మహిళలతో కలిసి బస్సుల్లో సచివాలయానికి తరలివెళ్లారు.

అయ్యప్పస్వామి మహా పడిపూజ


మహా పడిపూజలో పాల్గొన్న యోగిశర్మ, గురుస్వామి రాజేశ్వరరావు

హైదర్‌నగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో చంటిస్వామి మహాపడిపూజను యోగిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాలాధరణ భక్తులు, భజనమండలి ఆలపించిన గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలాధరణ భక్తులు పాల్గొన్నారు.

దేశంలో ఉనికిని చాటడానికి సిద్ధం



మాట్లాడుతున్న హరి బాయిరెడ్డి

గచ్చిబౌలి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏఐ ఆధారిత హెచ్ఆర్ టెక్నాలజీలో లీడరైన ఫినోమ్ దేశంలో తన ఉనికిని చాటడానికి సిద్ధంగా ఉందని సంస్థ అధ్యక్షుడు, సీఓఓ వ్యవస్థాపకుడు హరి బాయిరెడ్డి తెలిపారు. సోమవారం కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే రెండేళ్లలో తన శ్రామిక శక్తిని రెట్టింపు చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ఫినోమ్ హైదరాబాద్, వైజాగ్, బెంగుళూరులో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ఫినోమ్ ఇండియా- హెచ్ఆర్ ఇన్నోవేషన్ కోసం ఒక హబ్ డిసెంబర్ 13న హైదరాబాద్‌లో హోస్ట్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


డీసీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కార్యవర్గ సభ్యుడు రవీందర్‌రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్

హైదర్‌నగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మూసాపేట్ జోనల్ పరిధిలోని కూకట్‌పల్లి, వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్స్ మౌలిక సదుపాయాలు కల్పించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యవర్గ సభ్యులు రవీందర్‌రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ డిప్యూటీ కమిషనర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. దాదాపు అన్నికాలనీ/బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీ చాలావరకు దెబ్బతిన్నాయని, పారిశుధ్య పనులు సక్రమంగా జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను పరిష్కరించాలని వారు డీసీని కోరారు. కార్యక్రమంలో మణి భూషణ్, రామరాజు, నరేందర్ రెడ్డి, కేశవ్, నర్సింగ్‌రావు, భూపాల్‌రెడ్డి, కుమార్‌యాదవ్, వెంకటస్వామిరెడ్డి, అరుణ్‌కుమార్, గోపాల్‌రావు, బాలుయాదవ్, రాజిరెడ్డి, కృష్ణంరాజు, రమేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే గాంధీ


లబ్ధిదారుల కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

మియాపూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట, చందానగర్, భారతీనగర్ డివిజన్లకు సంబంధించి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మియాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. దాదాపు రూ.59,06,844 చెక్కులను 59మంది కుటుంబ సభ్యులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు. నిరుపేదల ఆడబిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేనివిధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, నాయకులు రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, గంగాధర్, చాంద్ పాష, వెంకటేష్, రజనీకాంత్, తిరుపతి, జాకీర్, పవన్‌గౌడ్, నరేందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు

గచ్చిబౌలి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో డాక్ ఆన్‌లైన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం సోమవారం నిర్వహించారు. పలువురు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ బస్వరాజ్, వార్డు మెంబర్ శ్రీకళ, హెచ్ఎం పాండురంగారెడ్డి, దేవదాస్, అశ్రప్, డాక్ ఆన్‌లైన్ నిర్వాహకులు జనరల్ మేనేజర్ వంశీ, ప్రోగ్రాం మేనేజర్ గౌతమ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్: ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ తన కార్యాలయంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి కేక్‌కట్ చేసి, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ మరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, నరసింహులు, ధనుంజయ్, రాజ్యలక్ష్మీ, సౌందర్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువులో దోమల నివారణ మందు పిచికారీ


ఎల్లమ్మచెరువులో దోమల నివారణ మందు పిచికారీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరువులో గుర్రపుడెక్క పెరుకుపోయింది. దోమలకు చెరువు ఆవాసంగా మారిందని పరిసర కాలనీవాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన సోమవారం చెరువు ప్రాంతంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఎంటమాలజీ సిబ్బందితో డ్రోన్‌సాయంతో చెరువులో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు కూడా తాము ఉంటున్న ఇంటిపరిసరాల్లో మురుగునీరు, చెత్తనిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు. రోడ్లు, కాల్వలు, చెరువుల్లో చెత్త, వ్యర్థాలను వేయొద్దని అన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి జీహెచ్ఎంసీ ఆటో కార్మికులకు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, వెంకటరెడ్డి, రాజుగౌడ్, నరసింహులు, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఫార్మా కంపెనీల్లో భద్రతా ప్రమాణాలు పెంచాలి'

జీడిమెట్ల, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆరోర్ ఫార్మాసూటికల్స్ పరిశ్రమలో సంభవించిన ప్రమాదంపై ప్రాథమిక నివేదికను విడుదల చేయాలని మానవ హక్కుల వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. గత నెల 20న రియాక్టర్ పేలి అనిల్, బలరాం అనే కార్మికులు మృతి చెందారు. మరో ఇద్దరు కార్మికులు గాయపడ్డారని సైంటిస్ట్ ఫర్ పీపుల్, మానవహక్కుల వేదిక నిజనిర్ధారణ జరిపి వివరాలు వెల్లడించారు. రియాక్టర్ క్లీనింగ్‌కు ఆధునిక పద్ధతులు వినియోగిస్తున్నా కొన్ని కంపెనీలు నేటికి పాత పద్ధతులనే వాడుతున్నారని అన్నారు. ప్రమాదం సంభవించినప్పుడు కనీసం ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వలేదని, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఎన్‌జీటీ సకాలంలో చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. చనిపోయిన కార్మికులకు కోటి రూపాయాలు కంపెనీ యాజమాన్యం చెల్లించాలని సూచించారు. అన్ని కంపెనీల్లో భద్రతా ప్రమాణాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నిజ నిర్ధారణలో రిటైర్డ్ సైంటిస్ట్ కె.బాబురావు, మానవ హక్కుల వేదిక హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి సంజీవ్, కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.

ఫిషరీస్ కో-ఆపరేటివ్ అధ్యక్షుడు హౌజ్ అరెస్ట్

గాజులరామారం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): సూరారంలోని మేడ్చల్‌జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ అధ్యక్షుడు మన్నెరాజును పోలీసులు ఆదివారం రాత్రి హౌజ్ అరెస్ట్ చేశారు. తెలంగాణలో వివిధ జిల్లాల నుంచి మత్స్యకారులు వారి సమస్యలపై ఢిల్లీలో నిరసన తెలిపేందుకు ఏర్పాట్లు చేసుకొన్నారు. ఈసందర్భం గా పోలీసులు అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్ట్‌లను ప్రభుత్వమే చేయించిందని, అరెస్ట్‌లతో ఢిల్లీ వెళ్లకుండా ఆపలేరని రాజు అన్నారు.

పాత కక్షలతో యువకుడిపై కత్తితో దాడి

పేట్ బషీరాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల గ్రామానికి చెందిన బాలపోగు ప్రేమ్(21) ఆదివారం రాత్రి స్నేహితులైన జామవా అలియాస్ బన్నీ(21)తో పాటు మరో నలుగురితో నిర్జన ప్రదేశంలో మద్యం తాగుతున్నారు. బన్నీకి గతంలో ప్రేమ్‌తో గొడవ జరిగింది. ప్రేమ్ తన స్నేహితులతో కలిసి ఇంటికి వెళ్తుండగా కోపోద్రిక్తుడైన బన్నీ కూరగాయలు తరిగే కత్తితో ప్రేమ్‌ను పొడిచాడు. దీంతో ప్రేమ్‌కు తీవ్ర రక్తస్రావం కావడంతో సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అతని తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పేట్ బషీరాబాద్ ఎస్సై లావణ్య గౌడ్ తెలిపారు.

భార్యతో వివాహేతర సంబంధం..

కత్తితో పొడిచిన భర్త

గాజులరామారం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తిని భర్త కత్తితో పొడిచాడు. ఈ సంఘటన సూరా రం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ భరత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చింతల్‌కు చెందిన శ్రీనివాస్, షాపూర్‌నగర్‌కు చెందిన సునీల్(35) స్నేహితులు. సునీల్ శ్రీనివాస్ ఇంటికి తరచుగా వెళ్లేవాడు. ఈ క్రమంలో అతని భార్యతో సాన్నిహిత్యం పెరిగి వివాహేతర సంబంధంగా మారింది. ఐదు రోజుల క్రితం సునీల్ శ్రీనివాస్ భార్యను తీసుకుని రాజీవ్‌గాంధీనగర్‌లో గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఇదే క్రమంలో శ్రీనివాస్ తన భార్యను వెదుకుతూ రాజీవ్ గాంధీనగర్‌లో ఉంటున్నట్లు తెలుసుకుని వెళ్లి చూడగా సునిల్‌తో కన్పించింది. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఆవేశానికి గురైన శ్రీనివాస్ సునీల్‌ను గదిలో ఉన్న షాకుతో వీపుపై పొడిచాడు. ఇది గమనించిన స్థానికులు అతడిని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి


దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి, కదిరివన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాలకు చెందిన 490 మంది సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీవెన్స్‌సెల్‌కు వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి వాటిని సిబ్బంది ఆన్‌లైన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా అధికారులు ఆశన్న, కోటాజీ, ఇలియాజ్ అహ్మద్, శ్రీరాం, ఆర్.రోహిణి, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

9 కేసుల్లో మోస్ట్ వాంటెడ్

● మూడు ఏళ్లుగా పరారీలో ఉన్న ప్రదీప్
● రాజస్థాన్‌లో పట్టుకున్న సైబరాబాద్ సీసీఎస్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అతనో ఘరానా నేరస్థుడు.. 9 కేసుల్లో మోస్ట్ వాంటెడ్.. నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి.. మూడేళ్లుగా ఆచూకీ తెలియకుండా పరారీలో ఉన్నాడు.. పెండింగ్ కేసులపై దృష్టి పెట్టిన సైబరాబాద్ సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగి ఘరానా మోసగాడి ఆటకట్టించారు. రాజస్థాన్‌లో అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. సీసీఎస్ డీసీపీ నరసింహా తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం దౌల్‌పూర్ జిల్లా బచౌలా గ్రామానికి చెందిన ప్రదీప్.. 2020 నుంచి 2022 వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలు దొంగతనాలు, దోపిడీలకు పాల్పడ్డాడు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నాడు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 9 కేసుల్లో మోస్టు వాంటెడ్ క్రిమినల్‌గా ఉన్నాడు. నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉండడంతో డీసీపీ నరసింహా ఆధ్వర్యంలో సీసీఎస్ ప్రత్యేక టీమ్ రంగంలోకి దిగింది. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా నిందితుడు రాజస్థాన్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు నేరస్థుడి ఆటకట్టించి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఘరానా నేరస్థుడిని పట్టుకోవడానికి కష్టపడిన ఏసీపీ శశాంక్‌రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, కొల్లూరు ఎస్‌హెచ్‌వో రవీందర్, హెడ్ కానిస్టేబుల్ వీరాస్వామి, రవీందర్‌రెడ్డి, కుమార్‌ను సీపీ అభినందించారు.

విద్యార్థినులపై కుక్కల దాడి

● ఇద్దరికి గాయాలు ● కోఠి మహిళా యూనివర్సిటీలో ఘటన


కుక్కల దాడిలో గాయపడిన విద్యార్థినులు

మంగళ్‌హాట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో కుక్కలు స్వైరవిహారం చేశా యి. ఇద్దరు విద్యార్థినులను కరిచాయి. తీవ్ర గాయాలతో ఆస్పత్రులపాలయ్యారు. వేలమంది విద్యార్థులు చదివే విశ్వవిద్యాల యం, అందులోనూ మహిళా హాస్టళ్లు ఉన్న ప్రాంతంలో కుక్కలు విద్యార్థులను కరవడంతో మిగిలిన వారు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లాకు చెందిన అంకిత(19) కోఠి మహిళా విశ్వవిద్యాలయంలోని హోంసైన్స్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో హాస్టల్ నుంచి తరగతి గదికి వెళ్తుండగా కుక్కలు వెంటపడడంతో ఆందోళనకు గురై కిందపడిపోయింది. కంటి వద్ద తీవ్ర గాయం కావడంతో పాటు కుక్కకాటు కారణంగా చెవికి తీవ్ర గాయమైనట్లు తెలిసింది. వెంటనే స్పందించిన సిబ్బంది ఆమెను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఇదిలా ఉండగా, డిగ్రీ చదువుతున్న మరో విద్యార్థినిని సైతం కుక్కలు కరవడంతో గాయాలైనట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఆమె వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు. వారంలో నాలుగుసార్లు కుక్కలను తరలించాలని ఫిర్యాదు చేస్తున్నామని, అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలియడం లేదని వారు పేర్కొన్నారు.

మహిళను మోసం చేసిన సినీ కో డైరెక్టర్

బంజారాహిల్స్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): వివాహిత మహిళను విడాకులు ఇచ్చేలా ప్రోత్సహించి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడంతో పాటు ఆమె డబ్బుతో మరొకరిని వివాహం చేసుకున్న సినీ కో డైరెక్టర్‌పై కేసు నమోదయింది. నగరానికి చెందిన ఓ మహిళకు 2016లో వివాహం అయింది. ఓ కుమారుడు జన్మించాక భర్తతో గొడవపడి 2021 నుంచి అతనికి దూరంగా ఉంటోంది. ఇదిలా ఉండగా సినీ పరిశ్రమలో కో డైరెక్టర్‌గా పనిచేసే షేక్ గౌస్ మొయినుద్దీన్ అలియాస్ చిన్నాతో పరిచయం ఏర్పడింది. అతడు ప్రేమిస్తున్నానని యూసుఫ్‌గూడలో ఓ గదిలో ఆమెకు తాళికట్టి కాపురం మొదలు పెట్టాడు. తన తల్లి వస్తుందని మహిళను లేడీస్ హాస్టల్.. అటు నుంచి వేరుగా ఓ గది తీసుకొని ఉంచాడు. కాగా మొయినుద్దీన్‌కు మరో యువతితో వివాహం అయినట్టు ఆమెకు తెలిసింది. మోసపోయినట్టు గ్రహించిన బాధితురాలి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షాప్‌కు వెళ్లొచ్చేసరికి వాహనం చోరీ

బంజారాహిల్స్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): షాప్‌కు వెళ్లొచ్చేసరికి వాహనం చోరీకి గురైంది. ఇందిరానగర్‌కు చెందిన వై.ధర్మారావు ఈనెల 7న తన ద్విచక్ర వాహనంపై మెడికల్స్‌కు వెళ్లాడు. షాపుకు వెళ్లి కొనుగోలు చేసి బయటకొచ్చే సరికి వాహనం కనిపించలేదు. అన్నిచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రీన్ ఎలక్ట్రిసిటీ వినియోగంలో ఈసీఐఎల్ మరో అడుగు


పీవీ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో సంస్థ చైర్మన్ అండ్ ఎండీ అనురాగ్‌కుమార్ తదితరులు

కుషాయిగూడ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్స్ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిన ఈసీఐఎల్ సంస్థ గ్రీన్ ఎలక్ట్రిసిటీ వినియోగంలో మరో అడుగు వేసింది. ప్రస్తుతం ఉన్న 500 కిలో వోల్ట్స్ సామర్థ్యంతో కూడిన సోలార్ పీవీ పవర్ ప్లాంట్‌కుతోడు అడ్మిన్ బిల్డింగ్ సమీపంలో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈసీఐఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్‌కుమార్ ప్లాంట్‌ను సోమవారం ప్రారంభించారు. మొత్తం 912 ప్యానెల్స్‌తో ఏర్పాటు చేసిన ఈ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా ఈసీఐఎల్ సంస్థకు అవసరమయ్యే వెయ్యి కిలో వోల్ట్స్ సోలార్ విద్యుత్‌ను సమకూర్చుకున్నట్లయింది. రాబోయే 25 ఏళ్లపాటు రోజూ 2000 కిలో వాట్స్ విద్యుత్‌ను వినియోగించుకునే అవకాశం కలిగిందని అనురాగ్ కుమార్ వెల్లడించారు. సోలార్ విద్యుత్ వాడకం ద్వారా సంవత్సరానికి 360 టన్నుల మేరకు కార్బన్ ఫూట్ ప్రింట్‌ను తగ్గించగలుగుతామని వివరించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు అనేష్ కుమార్ శర్మ(టెక్నికల్), రాజేంద్ర కుమార్ ప్రకాష్(ఫైనాన్స్), ఇతర అధికార సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావాణికి ఎవరూ రాకపోవడంతో ఒక్కరే కూర్చున్న అధికారి

ప్రజావాణికి స్పందన కరువు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపడంలేదు. కొంపల్లి మున్సిపల్‌లో నాలుగు నెలలుగా నిర్వహిస్తున్న ప్రజావాణిలో నేటి వరకు 15 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయంటే అర్థం చేసుకోవచ్చు. ఈ 15 ఫిర్యాదుల్లో అత్యధికంగా టౌన్ ప్లానింగ్‌కు 12, మురుగునీటి పైప్‌లైన్‌కు 2 వచ్చాయి. ఈ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన లేకపోవడంతోనే కార్యాలయానికి ప్రజలు రావడంలేదనే విమర్శలు వస్తున్నాయి.



సమస్యలను తెలుసుకుంటున్న డీసీ మల్లారెడ్డి

ఫిర్యాదుల వెల్లువ

కుత్బుల్లాపూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణిలో తమ సమస్యలను పరిష్కరించాలని పలువురు వినతిపత్రాలను అందజేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ ప్రజావాణిలో పది వినతిపత్రాలు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్‌కు ఐదు, పారిశుధ్యానికి సంబంధించి రెండు, విద్యుత్‌కు ఒకటి, పన్నులు ఒకటి, డ్రైనేజీకి ఒక దరఖాస్తులు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. అలాగే గాజులరామారంలో టౌన్‌ప్లానింగ్‌కు రెండు, ఇంజనీరింగ్‌కు రెండు దరఖాస్తులు వచ్చాయని డీసీ మల్లారెడ్డి తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని వారు స్పష్టం చేశారు.



ప్రధాన రోడ్డులో మురుగునీటి నిల్వలు



ఓపెన్ ప్లాటులో చెత్త కుప్పలు

కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని నవోదయనగర్‌లో సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ప్రధానంగా ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, మురుగునీటి సమస్యలు ఎదురవుతున్నాయి. నవోదయనగర్, అంబేద్కర్‌నగర్ మజీద్ సమీపంలోని ఓపెన్ ప్లాట్స్‌లో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. పారిశుధ్య సిబ్బంది అటు వైపు కన్నెత్తి చూడకపోవడం, పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా ప్రధాన రోడ్డులో అక్కడక్కడ మురుగునీటి నిల్వలు కన్పిస్తున్నాయి. వెరసి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని నవోదయనగర్ వాసులు కోరుతున్నారు.



ఫౌంటెయిన్‌లో దుర్గంధంగా మారిన నీరు



ఉపయోగంలో లేని వాటర్ ఫౌంటెయిన్

వాటర్ ఫౌంటెయిన్ నిరుపయోగమేనా..?

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని సుచిత్ర చౌరస్తాలో దాదాపుగా రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెయిన్ నిరుపయోగంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్‌లో చౌరస్తాల సుందరీకరణలో భాగంగా సుచిత్రలో గత ప్రభుత్వ హయాంలో ఫౌంటెయిన్‌ను నిర్మించారు. ఇటీవల దాని నిర్వహణ లోపంతో అధ్వాన్నంగా మారింది. ఫౌంటెయిన్ చుట్టూ ఉన్న నీరు నల్లగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. సుచిత్ర చౌరస్తాలో మేడ్చల్‌తో పాటు వివిధ జిల్లాలకు వెళ్లే బస్టాండ్ దగ్గరగా ఉండడంతో అక్కడ నిలబడలేకపోతున్నామని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దాన్ని నిర్వహణ చేసే వారు పట్టించుకోకపోవడంతో ఇలా మారిందని స్థానికులు, వాకర్స్ వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఫౌంటెయిన్ నిర్వహణను పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయాలి

జీడిమెట్ల, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): సూరారంకాలనీ రామ్‌లీలా మైదానం వద్ద పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మురుగునీటిని అరికట్టాలని, పెద్ద డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. బీజేపీ నాయకులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కాలనీవాసులు కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్‌కు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్లు, అధికారులకు సూరారంకాలనీ ఓంజెండా నుంచి రాంలీలా మైదానం వరకు నిత్యం పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు కనిపించలేదా అని ప్రశ్నించారు. రోడ్డుపైన మురికినీరు పారుతుండటంతో ఈ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు తక్షణమే పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేసి నూతన లైన్ నిర్మించాలని కోరారు.



డీసీకి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నేతలు

సీజ్ చేసిన భవన నిర్మాణ పనులు ఆపాలి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సుభాశ్‌నగర్ డివిజన్ గణేష్ నగర్ కాలనీలో ఫాక్స్‌సాగర్ నాలా బఫర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని గతంలోనే జీహెచ్‌ఎంసీ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన భవనాన్ని వేసిన సీల్ తొలగించి మరలా నిర్మాణ పనులు చేపడుతున్నారని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు స్పందించి తక్షణమే బిల్డర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి స్టే వెకెట్ అయ్యేలా కౌంటర్ ఫైల్ చేయాలని ఆయన కోరారు. వారు తీసుకున్న 145/2024, 143/2024, 138/2024ఎస్ నంబర్లతో సహా సోమవారం కుత్బుల్లాపూర్ ప్రజావాణిలో బీజేపీ నాయకులు ఆకుల సతీశ్ బృందం డీసీ నర్సింహకు ఫిర్యాదు చేశారు.



భగవద్గీత జయంతి మహోత్సవంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): భగవద్గీత జయంతి మహోత్సవ, సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక గీత పఠన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి హాజరయ్యారు. సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని హెచ్‌ఎంటి కమ్యూనిటీహాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. యోగా, ధ్యానం, శారీరకంగా ఆరోగ్యాన్ని, మానసికంగా ప్రశాంతతను ఇస్తాయన్నారు. కార్యక్రమంలో యోగా గురువు మల్లేశ్, ఎంఎస్ వాసు, సురేష్‌గౌడ్, విఘ్నేష్, సైదులు, నిర్వాహకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సమయానికి అందని రేషన్

ఇబ్బందుల్లో ప్రజలు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిరుపేదలకు ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యం సమయానికి అందడంలేదు. దీంతో బయట అధిక ధరలు పెట్టలేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు. సమయానికి రేషన్ దుకాణాలు తెరుచుకోకపోవడంతోనే ఈ సమస్య తలెత్తుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రేషన్ దుకాణాలు తెరుచుకోవడంలేదు. ప్రతినెలా 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు తెరుచుకోవాల్సి ఉంది. ఆ సమయాల్లో లబ్ధిదారులకు తప్పనిసరిగా సరుకులను పంపిణీ చేయాలి. అయితే డివిజన్ పరిధి అంబేద్కర్‌నగర్ రేషన్ దుకాణం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉంది. సోమవారం షాపు తెరవకపోవడంతో ప్రజలు అసహనంగా వెనుదిరిగి వెళ్లిపోయారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే తాము ఒక రోజు సెలవు పెట్టుకుని షాపుకు వస్తే బంద్ చేసి ఉందని, మరొక రోజు సెలవు పెడితే జీతం తక్కువగా వచ్చి కుటుంబ పోషణ భారమయ్యే అవకాశముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

షాపు ముందన్నీ పిచ్చి మొక్కలే..

ఇదిలా ఉండగా అంబేద్కర్‌నగర్‌లోని రేషన్ దుకాణ పరిసరాలు పూర్తిగా అధ్వాన్నంగా మారాయి. పిచ్చి మొక్కలు భారీగా పెరిగాయి. అదేవిధంగా చెత్త, చెదారం కుప్పలు కుప్పలుగా పేరుకు పోయాయి. దుకాణానికి సంబంధించిన భవనం కూడా శిథిలావస్థకు చేరింది. ప్రమాదవశాత్తు కూలిపోయే అవకాశముంది.

తెలుసుకుంటాం

ఈ విషయంపై బాలానగర్ పౌర సరఫరాల శాఖాధికారి కళ్యాణ్‌ను వివరణ కోరగా స్టేజ్-1 అంటే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సీఐ) నుంచి గోదాములకు వస్తాయి.

అక్కడి నుంచి స్టేజ్-2 అంటే దుకాణాలకు సరఫరా జరుగుతుంది. అయితే ఈ నెల 20 శాతం వరకు షాపులకు సరుకులు రాలేదు. ఒకవేళ అంబేద్కర్‌నగర్ షాపుకు రాలేదేమో తెలిపారు. ప్రజలకు సరుకులను సమయానికి అందజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.



బియ్యం కోసం వచ్చి వెనుదిరిగి వెళ్తున్న లబ్ధిదారులు



తాళం వేసి ఉన్న అంబేద్కర్‌నగర్ రేషన్ దుకాణం

వేధింపులకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

షాపూర్‌నగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆశాలపై ప్రభుత్వ అధికారుల వేధింపులకు నిరసనగా సోమవారం షాపూర్‌నగర్ సాగర్‌హోటల్ చౌరాస్తాలో దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల నాయకులు పసుల అంజయ్య, దేవదానంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశాలు చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్నారన్నారు. ఆశాలకు కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహించినా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించింది ఆశాలేనని వారు పేర్కొన్నారు. అలాంటి వర్కర్లను ప్రభుత్వ అధికారులు అవమానాలకు గురిచేయడం భావ్యం కాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖలీల్, వినయ్ పాల్గొన్నారు.

ఫిషరీస్ కో-ఆపరేటివ్ అధ్యక్షుడు హౌస్ అరెస్ట్



మన్నె రాజును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

గాజులరామారం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ అధ్యక్షుడు మన్నె రాజును సూరారం పోలీసులు ఆదివారం రాత్రి ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి మత్స్యకారులు వారి సమస్యలపై ఢిల్లీలో నిరసన తెలిపేందుకు ఏర్పాట్లు చేసుకొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు అరెస్ట్ చేయడంతో రాజు మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్ట్‌లను ప్రభుత్వం చేయించిందని, అరెస్ట్‌లతో ఢిల్లీ వెళ్ళకుండా ఆపలేరన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

జోన్ బృందం: డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్, గాజులరామారం, కొంపల్లి మున్సిపల్‌లో ఘనంగా నిర్వహించి కేక్‌లు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్‌లో కొంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బి.ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.



దేవేందర్‌నగర్‌లో కేక్ తినిపిస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీనివాస్‌గౌడ్ దృశ్యం



గాంధీనగర్‌లో కేకును కట్ చేస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్ తదితరులు



తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు తరలిన మహిళలు



కొంపల్లిలో కేక్‌ను కట్‌చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, జిమ్మి దేవేందర్, కౌన్సిలర్లు



గాజులరామారంలో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన కొలన్ హన్మంత్‌రెడ్డి, గంగుల అంజలీయాదవ్, అవిజే సేమ్స్

సోనియాగాంధీ త్యాగాలను మరువలేరు

జీడిమెట్ల, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): సోనియాగాంధీ త్యాగాలను దేశ ప్రజలు మరువలేరని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఐలయ్యగౌడ్ అన్నారు. జగద్గిరిగుట్టలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మాజీ కౌన్సిలర్ జి.వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రమిచ్చిన సోనియాగాంధీని ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరన్నారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. కార్యక్రమంలో ఎం.జనార్ధన్, మంగా, సులోచన, రూస్సీ, సత్యలక్ష్మీ, భాగ్య, బండి యాదగిరి, శేఖర్ పాల్గొన్నారు.

కేటీఆర్ రాకతో బీఆర్‌ఎస్‌లో జోష్



కేటీఆర్ రాకకోసం గండిమైసమ్మలో వెలిసిన ఫ్లెక్సీలు

దుండిగల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవవర్గం గండిమైసమ్మ చౌరస్తాలో నిర్మించిన బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాజీమంత్రి కేటీఆర్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు సూరారం, బహదూర్‌పల్లి చౌరస్తా, గండిమైసమ్మ చౌరస్తాలలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పోటా పోటీగా తలపడే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేశారు. సాయంత్రం 4 గంటలకు రావాల్సిన కేటీఆర్ దాదాపు 6 గంటలకు బహదూర్‌పల్లిలోని శ్రీరాంనగర్ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపన్ టాప్ జీపుల ద్వారా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, జిల్లాల ఎమ్మెల్యేలు ఆయనతో గండిమైసమ్మ చౌరస్తా మీదుగా నేరుగా పార్టీ కార్యాలయానికి ఆరున్నర గంటల వరకు చేరుకున్నారు. ముందుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. వేదికపై కళాకారుల బృందంతో రసమయి బాలకిషన్ పాటలతో, దేశపతి శ్రీనివాస్ సైతం తెలంగాణ ఉద్యమంతో పాటు అప్పటి స్మృతులను గుర్తు చేస్తూ కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్ ఉనికినే లేకుండా చేస్తానని ఆరాటపడుతున్నాడు. అది సాధ్యమేనా...? అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం మూర్ఖత్వమే అన్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రస్తుత జిల్లా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్‌లు, పార్టీల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కేటీఆర్‌కు కరచాలనం చేస్తున్న నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో చర్చిస్తున్న సంఘం నేతలు

విద్వేషాలను రెచ్చగొడితే చర్యలు తీసుకోవాలి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కులపరంగా విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత వెలమ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమనేని పాపారావు డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపెల్లి శంకర్ వెలమలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై పోలీసులు, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని కోరుతూ తాము ఆందోళన కార్యక్రమాలను చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని, ఏ ఇతర పార్టీ కూడా చేర్చుకోవద్దన్నారు. సమాజంలో కులాలపై ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాలంటే ఇలాంటి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, దివాకర్‌రావు, శ్రీలత, ప్రధాన కార్యదర్శి కొట్టె వీణ, కోశాధికారి హరీష్ రావు, దామోదర్‌రావు, వెంకటేశ్వరరావు, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శంకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న త్రిబుల్ ఆర్ బాధితులు

త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయాలి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మెడలు వంచి త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేసేందుకు అసెంబ్లీలో తమ సమస్యలను లేవనెత్తాలని ఎమ్మెల్యేలకు రైతులు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్, గజ్వేల్, భువనగిరి ప్రాంతాలకు చెందిన బాధిత రైతులు మాట్లాడుతూ అసెంబ్లీలో త్రిబుల్ ఆర్ రైతుల సమస్యలపై చర్చించి అలైన్‌మెంట్ శాస్త్రీయబద్ధంగా ఓఆర్‌ఆర్ నుంచి 40 కిలోమీటర్లు తీసుకెళ్లాలని కోరారు. భూమికి భూమి ఇవ్వాలి, లేదంటే బహిరంగ మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, ఇంట్లో ఒకరికి ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. త్రిబుల్ ఆర్ వేయడం వల్ల జరిగే అభివృద్ధిలో ఫిబ్రవరి బాధిత రైతులను భాగస్వాములను చేయాలని, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకట రమణారెడ్డిలను కలిసి కోరారు. అంతకుముందు ఎమ్మెల్యేలకు రైతులంతా వినతిపత్రాలను అందజేశారు.



సీపీఎం నూతన కార్యదర్శి వర్గం

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాడాల్సిందే

నిజాంపేట, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): సీపీఎం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మహాసభలు ముగిసిన సందర్భంగా ఆ పార్టీ నూతన జిల్లా కార్యదర్శి పి.సత్యం ప్రగతినగర్ సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి, వాటిని పరిష్కరించేందుకు పోరాడాల్సిందేనన్నారు. అంబీర్ చెరువు కాలుష్య నివారణ, జవహర్‌నగర్ డంపింగ్ యార్డు, శివారు ప్రాంతాల్లో 20 వేల లీటర్ల తాగునీటిని ఉచితంగా అందజేయాలని, కార్మికులకు రూ.26 వేల వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, నూతన కమిటీ సభ్యులు కె.రవి, చంద్రశేఖర్, అశోక్, వినోద్, రాజశేఖర్, ఆర్.సంతోష్, బి.వెంకటరామయ్య, వరప్రసాద్, కీలుకాని లక్ష్మణ్, ఎం.నరేష్, శంకర్, లింగస్వామి, సబిత, వెంకన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ భద్రతా ప్రమాణాలు పెంచాలి

జీడిమెట్ల, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆరోర్ ఫార్మాసూటికల్స్ పరిశ్రమలో సంభవించిన ప్రమాదంపై ప్రాథమిక నివేదికను విడుదల చేయాలని మానవ హక్కుల వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. గత నెల 20న రియాక్టర్ పేలి అనిల్, బలరాం అనే కార్మికులు మృతి చెందారు. మరో ఇద్దరు కార్మికులు గాయపడ్డారని సైంటిస్ట్ ఫర్ పీపుల్, మానవహక్కుల వేదిక నిజనిర్ధారణ జరిపి వివరాలు వెల్లడించారు. రియాక్టర్ క్లీనింగ్‌కు ఆధునిక పద్ధతులు వినియోగిస్తున్నా కొన్ని కంపెనీలు నేటికి పాత పద్ధతులనే వాడుతున్నారని అన్నారు. చనిపోయిన కార్మికులకు కోటి రూపాయాలు కంపెనీ యాజమాన్యం చెల్లించాలని సూచించారు. అన్ని కంపెనీలలో భద్రతా ప్రమాణాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నిజ నిర్ధారణలో రిటైర్డ్ సైంటిస్ట్ కె.బాబురావు, మానవ హక్కుల వేదిక హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి సంజీవ్, కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

పేట్ బషీరాబాద్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లిలోని రామాలయంలో సోమవారం శ్రీఅయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజను ఘనశాల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీంతో పరిసర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి సేవలో తరించారు. ఈ కార్యక్రమంలో ఘనశాల నందకుమార్, టేకుమట్ల అజయ్ పాల్గొన్నారు.

పాత కక్షలతో యువకుడిపై కత్తితో దాడి

పేట్ బషీరాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల గ్రామానికి చెందిన బాలపోగు ప్రేమ్(21) ఆదివారం రాత్రి స్నేహితులైన జాషువా అలియాస్ బన్నీ(21)తో పాటు మరో నలుగురితో నిర్జన ప్రదేశంలో మద్యం సేవిస్తున్నారు. అయితే బన్నీకి గతంలో ప్రేమ్‌తో గొడవ జరిగింది. ప్రేమ్ తన స్నేహితులతో కలిసి ఇంటికి వెళ్తుండగా కోపోద్రిక్తుడైన బన్నీ కూరగాయలు తరిగే కత్తితో ప్రేమ్‌ను పొడిచాడు. దీంతో ప్రేమ్‌కు తీవ్ర రక్తస్రావం కావడంతో సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు అతని తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్టు పేట్ బషీరాబాద్ ఎస్సై లావణ్య గౌడ్ తెలిపారు.

భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తిపై దాడి

గాజులరామారం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తిని భర్త కత్తితో పొడిచాడు. ఈ సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ భరత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చింతల్‌కు చెందిన శ్రీనివాస్, షాపూర్‌నగర్‌కు చెందిన సునీల్(35)లు స్నేహితులు. అయితే సునీల్ శ్రీనివాస్ ఇంటికి తరచుగా వెళ్లేవాడు. ఈ క్రమంలో అతని భార్యతో సాన్నిహిత్యం పెరిగి అక్రమ సంబంధంగా మారింది. ఐదు రోజుల క్రితం సునీల్ శ్రీనివాస్ భార్యను తీసుకుని రాజీవ్‌గాంధీనగర్‌లో గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఇదే క్రమంలో శ్రీనివాస్ తన భార్యను వెదుకుతూ రాజీవ్‌గాంధీనగర్‌లో ఉంటున్నట్లు తెలుసుకుని వెళ్లి చూడగా సునిల్‌తో కన్పించింది. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఆవేశానికి గురైన శ్రీనివాస్ సునీల్‌ను గదిలో ఉన్న షాకుతో వీపుపై పొడిచాడు. ఇది గమనించిన స్థానికులు అతడిని మల్లారెడ్డి ఆస్పత్రికి త రలించారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు



మొక్కలను తొలగిస్తున్న శానిటేషన్ సిబ్బంది

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ ఎంఎన్‌రెడ్డినగర్‌లో ఖాళీగా ఉన్న ప్లాట్లలో విపరీతంగా చెట్లు పెరిగి దోమలు వ్యాప్తి చెందాయి. దీంతో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్‌గౌడ్ పారిశుధ్య అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం పారిశుధ్య సిబ్బందితో అధికారులు, జవాన్లు చెట్లను, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు విజయ్, కర్ణాకర్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఏ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.